
# నారీశక్తి



**మిర్యాలగూడ, నవభూమి :** ఇంటి నాలుగు గోడల మధ్య నుంచి ఆమె బయటపడి కుటుంబ పోషణలో సగభాగమై శ్రమిస్తోంది. పురుషులతో సమానంగా అడుగులేస్తూ దొరికిన ప్రతీ అవకాశాన్ని వదలకుం డా దూసుకెళ్తోంది. సంక్షేమపథకాలే కాదు శ్రమైక జీవనంలో నూ ముందుంటోంది. అవకాశం ఏదైనా కావచ్చు.. అందిపుచ్చుకొని ఆర్థికాభివృద్ధిలో ఆమె పాత్ర కచ్చితంగా కనిపిస్తోంది. ప్రతీ పల్లెలోనూ వలసల నివారణకు అమలులోకి తెచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధిహామీ చట్టం అమలులో నారీమణులుకీలక పాత్ర పోషిస్తున్నారు. పని ప్రదేశాల్లో ఎక్కడ చూసినా వారి సం ఖ్యాబలమే ఎక్కువగా కనిపిస్తోంది. జిల్లాకు మంజూరైన ఉపాధి నిధులను ఖర్చు చేయడంతో వచ్చే 15శాత మెటీరియల్ కాం పొనెంట్ నిధులు దక్కించుకునేందుకు వారు ఏటా చెమటోడ్చుతున్నారు. ఫలితంగా ప్రతీ మండలానికి ఏటా కనీసం కోటి రూపాయల ఈజీఎస్ నిధులు మంజూరై పల్లె అభివృద్ధికి ఖర్చువుతున్నాయి. ఉపాధిహామీ పథకం వినియోగంలో నారీమణులు తమ శక్తి యుక్తులను ప్రదర్శించి పరోక్షం గా గ్రామాభివృద్ధికి బాసటగా నిలుస్తున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో పురుషులకంటే మహిళలు ఉపాధిహామీ పథకాన్ని అత్యధికంగా వినియోగించుకుంటున్నారు. ఈ పథకం కింద గ్రామాల్లో జరిగే ప్రతీ పనికి హాజరై అభివృద్ధిలో భాగస్వాములవుతున్నారు. ఏటా వేసవి సీజన్‌లో జరిగే పనులకు హాజరయ్యేందుకు ఆసక్తి ప్రదర్శిస్తున్న నేపథ్యంలో మహిళా కూలీల హాజరుశాతం అధికంగా నమోదవుతున్నట్లు నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్ (ఎన్‌ఎంఎంఎస) గణాంకాలు చెబుతున్నాయి. ఉమ్మడి జిల్లాలో రూ.422కోట్ల నిధులు గ్రామీణ ప్రాంతంలో జాబ్‌కార్డు ఉన్న ప్రతీ కుటుంబానికి ఉపాధిహామీ పథకం వర్తింపజేసేందుకు అధికారయంత్రాంగం కృషిచేస్తోంది. 2024- 25ఆర్థిక సంవత్సరంలో ఉమ్మడి జిల్లాలో రూ.422 కోట్ల నిధులను ఇప్పటికే కూలీల వేతనాల కోసం ఖర్చుచేశారు. నల్లగొండ జిల్లాలో 3,59, 768 జాబ్‌కార్డుల్లో 7,64,390 మంది కూ లీలు ఉన్నారు. 2024-25 సంవత్సరం లో ప్రతీ కుటుంబానికి 100రోజుల పని కల్పించేందుకు 82,22,218 పనిదినాలు మంజూరుకాగా, 63,8 8,894 పనిదినాలు పూర్తిచేసి రూ.193 కోట్ల నిధుల వినియోగం జరిగింది. సూర్యాపేట జిల్లాలో 2,62,632 కుటుంబాలకు జాబ్‌కార్డులు, 5,70, 256మంది కూలీలు ఉండగా, 65,17,562 పనిదినాలకు 51,12,894 పనిదినాలు ఉపయోగించి రూ.154కోట్ల నిధులు సద్వినియోగం చేసుకున్నారు. యాదాద్రి జిల్లాలో 1,43,220 కుటుంబాలకు జాబ్‌కార్డు, 2,85, 316మంది కూలీలు ఉండగా, 24,87,832 పనిదినాలను వినియోగించుకోగా రూ.75కోట్ల నిధులు ఖర్చుచేశారు. దీంతో ఉమ్మడి జిల్లాకు మెటీరియ ల్ కాంపొనెంట్ ఫండ్‌కింద 15శాతం ఈజీఎస్ నిధులు మంజూరు కావడంతో అభివృద్ధి ప్రాతిపదికన మండలాల వారీగా ఆయా నిధులను వెచ్చించి ఈ నెలాఖరునాటికి ఖర్చు చేసేందుకు అధికారులు కృషిచేస్తున్నారు. మహిళా కూలీలే అధికం.. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 7,65,620 కుటుంబాలకు ఉపాధిహామీ పథకం జాబ్‌కార్డు ఉండగా, 15,98,127 మంది కూలీలు నమోదై ఉన్నారు. వీరిలో 7,91,620 మంది పురుషులుండగా, 8,06,507 మంది మహిళా కూలీలు ఉన్నారు. అయితే ఉపాధి హామీ పథకం పనులు ప్రధానంగా ఏప్రిల్ మాసం నుంచి ముమ్మరంగా సాగుతాయి. దీంతో ప్రతీ రోజు సగటున 3.74లక్షల మంది కూలీలు పనులకు హాజరవుతుంటారని అధికారులు చెబుతున్నారు. అందుల్లో 70శాతం మంది మహిళా కూలీలే పని ప్రదేశాలకు వస్తున్నట్టు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. వీరంతా కష్టపడడంతో దినసరి వేతనాల కింద ఉపాధి నిధుల ఖర్చు జరిగితే గ్రామాభివృద్ధికోసం 15శాతం ఉపాధిహామీ నిధులు మంజూరై సీసీరోడ్లు, అంగన్‌వాడీ కేంద్రం పక్కాభవనం, పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణ వంటి అభివృద్ధి పనులు చక్కబడుతున్నాయి. అయితే ఉపాధి హామీపథకాన్ని వినియోగించడంలో మహిళా కూలీలు ముందుండడంతో ఈ నిధుల మంజూరు సాధ్యపడుతుండగా, గ్రామాభివృద్ధిలో నారీమణులపాత్ర పరోక్షంగా కనిపిస్తోంది. రూ.92కోట్ల నిధులొచ్చాయితి: శేఖర్‌రెడ్డి, డీఆర్‌డీవో, నల్లగొండ మెటీరియల్ కాంపొనెంట్ కింద 2024-25 ఆర్థిక సంవత్సరానికి జిల్లాకు రూ.92కోట్ల ఈజీఎస్ నిధులు మంజూరయ్యాయి. ఉపాధిహామీ పథకం కోసం కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ నుంచి మంజూరైన లేబర్ బడ్జెట్‌ను 82శాతానికి పూర్తిచేయడం జరిగింది. కూలీల వేతనాల చెల్లింపు కింద ఖర్చుచేసిన నిధుల ఆధారంగా మెటీరియల్ కాంపొనెంట్ కింద 15శాతం నిధులు గ్రామాభివృద్ధికి కేటాయించడం జరుగుతోంది. ఈ వార్షిక సంవత్సరంలో ఖర్చుచేసిన ఉపాధి నిధుల ఆధారంగా రూ.32.59కోట్ల ని?ధులు ఖర్చుచేయాల్సి ఉంది. మండలానికి సగటున రూ.కోటి వరకు అభివృద్ధి నిధులు మంజూరు కాగా, సీసీరోడ్లు, అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి ఖర్చుచేస్తున్నాం. మహిళా కూలీల పాత్ర కీలకమైంది: జి.తులసి, ఫీల్డ్‌అసిస్టెంట్, వేములపల్లి ఉపాధిహామీ పథకాన్ని వినియోగించుకోవడంలో పురుషులకంటే మహిళా కూలీల పాత్ర కీలకంగా ఉంది. పని ప్రదేశాల్లో మహిళా కూలీల హాజరుశాతం అధికంగా నమోదవుతోంది. ఏటా ప్రతీ రోజు పనులకు హాజరయ్యే కూలీల్లో ఎక్కువమంది వారే ఉంటూ లేబర్ బడ్జెట్ వినియోగంలో కీలకపాత్ర పోషిస్తున్నారు. మహిళా కూలీలు కష్టపడడంతోనే కంపొనెంట్ నిధులుమంజూరై గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగుపడుతున్నాయి.

నవభూమి

నల్లగొండ

అనుబంధం

09 మార్చి ,2025 ఆదివారం పేజీలు:4

www.epaper.navabhoomi.in


# ఎండిన పంటలకు నష్ట పరిహారం ఇవ్వాలి

## తాటికొండ సీతయ్య



**తుంగతుర్తి, నవభూమి :** కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంతో ఎండిపోయిన ఎస్సారెస్పీ ఆయకట్టు రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శనివారం తుంగతుర్తి మండల పరిధిలోని సూర్య తండా బీఆర్‌ఎస్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు . బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య మాట్లాడుతూ ఎస్సారెస్పీ కాలువల ద్వారా కాళేశ్వరం నీళ్లు అందిస్తారనే ఆశతో రైతాంగం యాసంగి నాట్లు వేశారని అన్నారు. పొలం నీళ్లు రాక ఎండి పోతుంటే రైతు గుండె గుబెల్ మంటుందని అన్నారు.రైతు ఏడ్చినా పాపం కాంగ్రెస్ ప్రభుత్వానికి తగలడం ఖాయమని హెచ్చరించారు. కేసీఆర్ (%ఖజ=%) ను బద్నాం చేయాలనే ఆలోచనతోనే మెడిగడ్డలో నీళ్లు ఆపకుండా అన్నారం, సుందిళ్ల ప్రాజెక్తులు నింపకుండా ఇసుక లారీలతో వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు. కాళేశ్వరం ద్వారా మోటార్లు నడిపించి నీళ్లిచ్చే అవకాశం ఉన్నా ప్రభుత్వ నిర్లక్ష్యంతో పంటలు ఎండిపోయాయని పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో వేసవి కాలం కూడా చెరువులు నిండుగా నిండి అలుగులు పొసే పరిస్థితి ఉండేదాని తెలిపారు. ఎండిపోయిన ప్రతి ఎకరాకు ప్రభుత్వమే నష్టపరిహారం చెల్లించి రైతులు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లకావత్ యాకూ నాయక్, మాజీ ఎంపీటీసీ మాన్సింగ్ నాయక్, శీను నాయక్, మంగు నాయక్, బిక్షం నాయక్, యాదగిరి నాయక్, వెంకన్న నాయక్, బద్దు యాదగిరి నాయక్, మహిళా రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ వేపూరి తిరుపతమ్మ



**కోదాడ, మార్చి 8 (నవభూమి ప్రతినిధి)** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కోదాడ వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. శనివారం మహిళా దినోత్సవ పురస్కరించని టీఎన్జీవో నాన్ గెజిటెడ్ కార్యాలయంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగస్తులు నిత్యం సవాళ్లతో కూడుకున్న శాఖలో మహిళా ఉద్యోగుల సేవలు ప్రశంస నీయమని అన్నారు. పుష్పగుచ్చాలు అందజేసి అభినందించారు. మహిళలు పోలీసు శాఖలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులను ఆదర్శంగా తీసుకొని ధైర్యంగా ఎదగాలన్నారు. మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి మాట్లాడుతూ. మహిళలు లేకుంటే ఈ సృష్టి లేదని ఓర్పుకి నేర్పుకి మానవత్వానికి ఆదర్శం మహిళలే అన్నారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి చరవాణి ద్వారా మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు షేక్ జానిమియా, దున్న శ్యామ్, కోదాడ పట్టణ టిఎన్జీవో అధ్యక్ష కార్యదర్శులు, గడ్డం చిరంజీవి, సిహెచ్ పద్మ, కోశాధికారి రాధిక, కేంద్ర సంఘ సభ్యులు పోటు వెంకటేశ్వరరావు, టీఎన్జీవో ఇరిగేషన్ శాఖ జిల్లా అధ్యక్షులు భూపతి వెంకటయ్య కార్యదర్శి నందిపాటి రవి, వివిధ యూనిట్ల నుంచి సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కూచిపూడి గ్రామంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**కోదాడ, మార్చ్ 8 (నవభూమి ప్రతినిధి)** మండల పరిధిలోని కూచిపూడి గ్రామంలో కూచిపూడి యువరాజ్యం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుక ఘనంగా శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ చింతా కవిత రాదారెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసి, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు మహిళా సాధికారతకు ప్రభుత్వాలు కృషి చేయాలని మహిళ లేకుంటే ఈ సృష్టి లేదని ఓర్పుకి, నేర్పుకి, మానవత్వానికి నిదర్శనమైన మహిళ ఈ రోజు సమాజంలో అడుగడుగునా వివక్షకు గురవుతూ అన్ని రంగాల్లో అణచివేయబడుతుందని అన్నారు. ఈ సందర్భంగా మహిళా మణులందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శెట్టి సురేష్ నాయుడు, ముత్యం సతీష్, గోపి, సతీష్, విజయ లక్ష్మి, పద్మ, నాగమణి, స్పందన, రమాదేవి, ఆదిలక్ష్మి, సోమేశ్వరి, త్రివేణి, దుర్గా, కూచిపూడి యువరాజ్యం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### మిర్యాలగూడ నియోజకవర్గంలో తాగు నీటి సరఫరా

# సక్రమంగా అమలు చేయాలి







ఎమ్మెల్యే బిఎల్ఆర్






**మిర్యాలగూడ నవభూమి,మార్చి 8:-** నల్గొండలో వేసవి కాలంలో త్రాగునీటి సరఫరా, నీటి పారుదల, విద్యుత్ సరఫరాల పై శనివారం నల్లగొండ కలెక్టరేట్ లో జరిగిన సమీక్షా సమావేశంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ జిల్లా అధికారులతో మాట్లాడి ప్రస్తుత వేసవి కాలంలో ఉమ్మడి జిల్లాలో త్రాగునీటి సమస్య రాకుండా, విద్యుత్ కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. నల్గొండ, సూర్యాపేట, భువనగిరి జిల్లాల అధికారులతో వేసవి కాలంలో త్రాగునీటి సరఫరా, నీటి పారుదల, విద్యుత్ సరఫరాలపై సమావేశంలో జిల్లా ఇన్చార్జ్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,ఆర్ అండ్ బి,సినిమాటోగ్రఫీ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి,శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, దేవరకొండ, నకిరేకల్, నాగార్జునసాగర్, తుంగతుర్తి, భువనగిరి ఎమ్మెల్యేలు బాలునాయక్, వేముల వీరేశం, కుందూరు జైవీర్ రెడ్డి, మందుల సామెల్, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, వేసవి కాలంలో ఉమ్మడి జిల్లాలో త్రాగునీటి సమస్య రాకుండా, విద్యుత్ కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. మంత్రులు ఇందిరమ్మ నమూనా ఇంటిని ఆవిష్కరించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్లు ఇలా త్రిపాఠి, హనుమంతరావు, తేజస్ నంద్ లాల్, ఎస్పి శరత్ చంద్ర లు పాల్గొన్నారు.

### జయరామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ

# మహిళా దినోత్సవ వేడుక

◆ **గ్రామపంచాయతీ మహిళా సిబ్బందిని సన్మానించిన జయరామ్**

**పెన్పహాడ్/ ప్రతినిధి ,మార్చ్ 08లి(నవభూమి)** జయరామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ జయ రామ కృష్ణ శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవమును మండల కేంద్రంలోని వారి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెన్ పహాడ్ గ్రామ పంచాయతీ మహిళా సిబ్బంది ఐన ఒగ్గు నీరజ, ఎడవల్లి ఎల్లమ్మ, ఒగ్గు సత్తమ్మ, ఒగ్గు రమణ, మామిడి రజితలను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం కొంత ప్రోత్సాహక నగదు అందజేసి స్వీట్స్ బాక్సులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జయరామకృష్ణ మాట్లాడుతూ మా యొక్క నాయనమ్మ తాతయ్యలైన స్వర్గీయ నీలకంఠం జోగమ్మ రామకృష్ణయ్యల జ్ఞాపకార్థం జయరామ్ ఫౌండేషన్ ఏర్పాటు చేసినానని తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం ను గ్రామపంచాయతీ మహిళా సిబ్బందితో జరుపుకోవడం, వారిని సన్మానించుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. గ్రామంలో మహిళా సిబ్బంది తమ విధులను సక్రమంగా నిర్వహిస్తున్నారని, గ్రామ పరిశుభ్రతలో వారి సేవలు అత్యున్నతమైనవని, వారిని ప్రోత్సహించడంలో భాగంగా ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది చిలువేరు సైదులు, ఒగ్గు నరేష్, ఒగ్గు మట్టయ్య, ఫౌండేషన్ సభ్యులు కోటమర్తి చరణ్, నీలకంఠం వీరేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.







# సిపిఐ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం




**మిర్యాలగూడ నవభూమి, మార్చి 8:-**అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సిపిఐ పార్టీ కార్యాలయంలో మహిళా సమాఖ్య జెండాను నాయకురాలు దాసర్ల దుర్గమ్మ ఆవిష్కరించారు. పార్టీ నాయకులతో కలిసి మహిళలందరూ సిపిఐ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా నాయకులు దాసర్ల దుర్గమ్మ, ఎస్కే.షమీం, బంటు రాజేశ్వరి, ఎర్రబోతు పద్మ మాట్లాడుతూ నేటికీ మహిళలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు పెద్దపీట అంటూ చెప్పి అమలు చేయడంలో వెనుకంజ వేస్తున్నారన్నారు.మహిళల మీద జరుగుతున్న దాడులను ఖండిస్తూ ప్రభుత్వాలపై తీరు మారకపోతే మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మహిళల తరపున నిలబడి పోరాటాలు నిర్వహిస్తామని వారన్నారు కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు రైతు సంఘం నాయకులు బిల్లా కనకయ్య, గుమ్మకొండ అంజమ్మ, కిష్టమ్మ, కోటమ్మ, సైదమ్మ, హనీ, పద్మ, సాలమ్మ, నీలమ్మ, చింటూ, గువ్వల వెంకటయ్య, కట్ట ఇద్దయ్య పాల్గొన్నారు.

# ఎఐఎఫ్డిడబ్లు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం




**మిర్యాలగూడ నవభూమి, మార్చి 8:-** నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం మిర్యాలగూడలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐఎఫ్డిడబ్లు జాతీయ కమిటీ సభ్యురాలు వస్కుల సైదమ్మ మాట్లాడుతూ మహిళలు శ్రామిక మహిళలు తమ హక్కుల కోసం పోరాటం చేసిన ఫలితంగానే మహిళల దినోత్సవం వచ్చిందన్నారు. మహిళలు వేధింపులకు గురవుతున్నారని మహిళల రక్షణ కమిటీలు ఏర్పాటు, చట్టాలు చేయాలన్నారు చాకలి ఐలమ్మ మద్దికేర లక్ష్మక్క మల్లు స్వరాజ్యం ఆరుట్ల కమలాదేవి ఆదర్శమూర్తులను ఆదర్శంగా తీసుకొని మహిళలు పోరాటాలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎఐడిఎఫబ్లు జిల్లా అధ్యక్షురాలు రామంజి జ్యోతి మహిళ నాయకురాలు కర్ణ, ఉప్పలమ్మ, స్వర్ణ, ఎల్లమ్మ, విజయ, సాలమ్మ, ఆదిలక్ష్మి, భద్రమ్మ పాల్గొన్నారు

# మిర్యాలగూడ పోలీస్ సబ్ డివిజన్‌లో భారీగా సీఐ, ఎస్ఐల బదిలీలు



**మిర్యాలగూడ నవభూమి, మార్చి 8:-** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ సబ్-డివిజన్ లో భారీగా సిఐల, ఎస్ఐల బదిలీలు జరిగాయి.మిర్యాలగూడ రూరల్ సీఐగా పిఎన్డీ ప్రసాద్ మిర్యాలగూడ ఒన్ టౌన్ సీఐగా మోతిరాం, టూ టౌన్ సీఐగా జి. సత్యనారాయణ ప్రస్తుత మిర్యాలగూడ రూరల్ సీఐ వీరబాబు,2 టౌన్ సీఐ నాగార్జునను మల్టీజోన్ 2 %×+% ఆఫీస్ కు మల్టీజోన్ 2 ఐజీ కార్యాలయానికి అటాచ్ చేశారు.అదేవిధంగా వాడపల్లిఎస్ఐగా కె.శ్రీకాంత్ రెడ్డి, మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ గాఎం.లక్ష్మయ్య ఇక్కడ పనిచేస్తున్న పి.లోకేష్ ను ఐజీ ఆఫీస్ కి అటాచ్ చేశారు. సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా ఉన్న సైదులు పదోన్నతిపై మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ -3 గా శనివారం బాధ్యతలు చేపట్టారు.

# స్త్రీ లేకపోతే అసలు సృష్టి లేదు

## బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్



**మిర్యాలగూడ, నవాభూమి మార్చి 8:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మిర్యాలగూడ జ్యోతిబా పూలే భవనంలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో మహిళలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్, కో కన్వీనర్ దాసరాజు జయరాజు మాట్లాడుతూ సమాజాన్ని కంటిపాపలా కాపాడే స్త్రీమూర్తికి మన వందనమన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న మహిళలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రతి మహిళ ఆర్థికంగా స్వయం సమృద్ధిగా ఉండాలని, సమాజంలో గౌరవంగా బతకాలనే లక్ష్యంతో అహర్నిశలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహిళలందరి ముఖాల్లో చిరునవ్వు వెల్లవిరియాలని, ముక్కోటి దేవుళ్ల ఆశీర్వాదాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో మహిళా సోదరీమణులు సుజాత, శారద, నాగలక్ష్మి, నాగమణి పాల్గొన్నారు.

# విజేత కళాశాలలో మహిళా దినోత్సవం



**మిర్యాలగూడ నవభూమి మార్చి 8:-**పట్టణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం విజేతపీజీ కాలేజీలో బీసీ సంఘం జిల్లా కార్యదర్శి బంటు కవిత, చిత్రం ఉమా, ఎస్సీ జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా డాక్టర్ వాసంతి, డాక్టర్ దివ్య రేణుక, శ్రీదేవి లాయర్, కవిత హాస్టల్ వార్డెన్, అరుణ హెడ్మాస్టర్, పూలమ్మ, బీసీ సంఘం నాయకులు ముజ్జ రామకృష్ణారావు, చేగొండి మురళీ యాదవ్, గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్,కె సురేష్ యాదవ్, రాజ్ కుమార్, ఫయాజ్, మరియు జిల్లా బీసీ అధ్యక్షులు నాయకులు చక్ర హరి రామరాజు, సత్యనారాయణ శంకర్ ముదిరాజ్, విష్ణుమూర్తి హాజరయ్యారు

# సృష్టికి మూలం మహిళ.. సమాజంలో మహిళల పాత్ర కీలకం

**ఆలేరు నవభూమి :** సృష్టికి జీవం పోసేది, సృష్టికి మూలం మహిళ అని ఆలేరు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మొరిగాడి మాధవి వెంకటేష్ అన్నారు. ఆలేరు పట్టణ కేంద్రం క్రాంతి నగర్‌లోని తన నివాసంలో జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలతో కలిసి కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుగూ.. మహిళలు చదువుకున్నప్పుడే అన్ని రంగాల్లో రాణిస్తారని చెప్పారు.నేటి సమాజంలో మహిళల పాత్ర కీలకమని అన్నారు. మహిళల అభ్యున్నతి కోసం సావిత్రిబాయి పూలే, ఝాన్సీ లక్ష్మీబాయి, మదర్ తెరిసా, చాకలి ఐలమ్మ మొదలగు వారు చేసిన సేవలను స్ఫూర్తిగా తీసుకొని మహిళలు ముందుకు నడవాలని కోరారు. సమాజంలోని మహిళలపై దాడులు జరగకుండా ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలు తీసుకురావాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో శ్యామల సోనీ, అశ్విని చైత్ర, లావణ్య, అర్చన, నవ్య, సంధ్య,స్వాతి నార్మడా వాణిశ్రీ, గీత స్వాతి దిశా అరుణ, లుబనా, లక్ష్మి, హేమలత తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగం వచ్చినా ఇంకా నిరుద్యోగులుగానే 1392 జూనియర్ లెక్చరర్ అభ్యర్థులు



**నల్లగొండ, నవభూమి :** తెలంగాణలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపక పోస్టుల భర్తీలో భాగంగా పరీక్షలు నిర్వహించి ఫలితాలు విడుదల చేసి పోస్టింగులు ఇవ్వకుండా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేశారు. జూనియర్ లెక్చరర్ పోస్టులకు ఎంపికైన అభ్యర్థులకు పోస్టింగ్ ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 11న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే మహా ధర్నా పోస్టర్లను టీఎస్ యూటీఎఫ్ నాయకులతో కలిసి నల్లగొండ పట్టణ గడియారం సెంటర్‌లో పోస్టర్లు ఆవిష్కరించారు.తక్షణమే జాయినింగ్ ఉత్తర్వులు ఇవ్వాలి తెలంగాణలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపక పోస్టుల భర్తీకై జూనియర్ లెక్చరర్ నోటిఫికేషన్ 2022లో వచ్చింది. 2023లో పరీక్షలు నిర్వహించి 2024లో ఫలితాలు విడుదల చేశారు. ఎంపికైన అభ్యర్థులందరికీ 2025 ఫిబ్రవరి 19 నాటికి కళాశాలలు కేటాయించారు. అయినప్పటికీ వారు ఇంకా అపాయింట్‌మెంట్ ఆర్డర్లు, పోస్టింగ్ ఆర్డర్లు అందుకోలేక పోయారు. ప్రభుత్వం నిరుద్యోగులపై నిర్లక్ష్యం వహించడం చాలా బాధాకరమని %జీ% అభ్యర్థులు వాపోయారు.పోస్టింగ్ ఆర్డర్లు ఇవ్వాలని మంత్రులు, ఉన్నత అధికారులను కలిసినప్పటికీ వారి నుంచి స్పందన కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగాలకు ఎంపికై నిరుద్యోగులుగా మిగిలిపోయి ఆర్థిక సమస్యలతో ఇబ్బంది పడుతున్నట్లు చెప్పారు. ఈ నెల 11న ఇందిరాపార్క్ వద్ద నిర్వహించే మహాధర్నాకు అభ్యర్థులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# రేవంత్ రెడ్డి బీజేపీలో చేరడం ఖాయం : ఒంటెద్దు నరసింహారెడ్డి

**నేరేడుచర్ల నవభూమి :** సీఎం రేవంత్ రెడ్డి బీజేపీలోకి వెళ్లడం ఖాయమని బీఆర్ఎస్ హుజూర్‌నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి అన్నారు. రేవంత్ వ్యవహార శైలే ఇందుకు నిదర్శనం అన్నారు. శనివారం బీఆర్ఎస్ నేరేడుచర్ల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రేవంత్‌రెడ్డి తన గురువు, ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకి తొత్తులా వ్యవహరిస్తూ తెలంగాణకు అన్యాయం చేస్తున్నట్లు దుయ్యబట్టారు. ఓటుకు నోటు కేసు నుండి బయటపడేందుకు కేంద్రంతో లాలూచి విషయంలో చంద్రబాబును ముందుపెట్టి రేవంత్ రెడ్డి నడిపిస్తున్నట్లుగా తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి ప్రచారం చేసిన ప్రతి చోటా బీజేపీ గెలువడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. మరోవైపు రేవంత్ రెడ్డికి అడుగడుగునా కేంద్ర మంత్రులు అండదండగా ఉంటూ వస్తుండడం పలు అనుమాలకు తావిస్తుందన్నారు. స్వయాన కాంగ్రెస్ నాయకులే తమ ఓటమికి రేవంత్ రెడ్డి కారణం అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లుగా ఆయన తెలిపారు. మంత్రులకు ప్రాజెక్టులపై అవగాహన లేకపోవడంతో చంద్రబాబు ఆంధ్రకు యధేచ్ఛగా నీటిని తరలించకపోతున్నారని, అంతే కాకుండా ప్రాజెక్టులను అడ్డుకునేలా కేంద్రానికి లేఖలు రాస్తున్నట్లు తెలిపారు.మహిళలను మోసం చేసిన కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా రాష్ట్ర మహిళా లోకాన్ని మోసం చేసిందే కాకుండా సిగ్గులేకుండా సంబరాల పేరుతో కాంగ్రెస్ నేతలు హంగామా చేస్తున్నారన్నారు.



## రాష్ట్ర మహిళా దినోత్సవానికి తరలి వెళ్ళిన మహిళలు



**మిర్యాలగూడ నవభూమి, మార్చి 8:-** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) రిసోర్స్ పర్సన్, స్వయం సహాయక సంఘాల మహిళలతో సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో శనివారం నిర్వహిస్తున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు వెళ్తున్న బస్సులకు జండా ఊపి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ శనివారం ఉదయం ప్రారంభించారు. మహిళలకు అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణలో మహిళా ప్రభుత్వం ఇందిరమ్మ పాలన కొనసాగుతుందన్నారు. మహిళలను ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేసేందుకు ప్రజా ప్రభుత్వం నిత్యం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, జి.జానకిరాంరెడ్డి, మెప్మా టీఎంసి పి.బక్కయ్య, అర్పిలు, ఎస్హెచ్జి మహిళలు పాల్గొన్నారు.

## సిపిఎం ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లకు ఘనసన్మానం

**మిర్యాలగూడ నవభూమి, మార్చి 8:-** మిర్యాలగూడ సీపీఎం కార్యాలయంలో సిపిఎం, ఐద్వా ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా, అంగన్వాడి టీచర్స్, ఆయాలను ఘనంగా శాలువాలతో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డి.మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, బి.పాండు, సిఐటీయు కార్యదర్శి టీ. రామ్మూర్తిలు సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లను వెంటనే కల్పించాలని కోరారు. మహిళలపై అఘాయిత్యాలు అత్యాచారాల నిరోధానికి కఠిన చట్టాలు అమలు చేయాలన్నారు. సన్మానం పొందిన వారిలో అంగన్వాడి టీచర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బొందు పార్వతి, నాయకులు ఇంద్రపల్లి సైధమ్మ, రషీదా బేగం, లలితమ్మ, రజిత, యాదాబాయిలున్నారు.






## యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

### పారిశుద్ధ కార్మికులను సన్మానిస్తున్న యువజన కాంగ్రెస్ నాయకులు



**భూదాన్ పోచంపల్లి నవభూమి మార్చి 08** మహిళ సాధికారత తోనే దేశ అభివృద్ధి సాధ్యమని యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు బద్దం వాసుదేవరెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భారత లవ కుమార్ అన్నారు.పురపాలక కేంద్రంలో శనివారం మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై గ్రామంలోని పారిశుద్ధ మహిళా కార్మికులకు వారు సన్మానించి చీరలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు మహిళలు అన్ని రంగాల్లో సమాన స్థాయిలో దూసుకెళ్తున్నారని వారన్నారు .ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గ్యార సందీప్, యూత్ డిస్టిక్ సెక్రెటరీ చేరాల సుధీర్, అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ వర్కాల భానుచందర్, జనరల్ సెక్రటరీ మహేష్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు కీర్తి సంజీవ చెక్క చింటూ శెట్టి మణీ,చేరాల మహేష్ ,శివకుమార్, నరేష్ ,భారత్, తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లో రోడ్డు ప్రమాద బాధితురాలికి రూ.11లక్షలు తీర్పునందించిన ఎడిజె వేణు

**మిర్యాలగూడ నవభూమి, మార్చి 8:-** మిర్యాలగూడ పట్టణం కోర్టు సముదాయంలో శనివారం నిర్వహించిన లోక్ అదాలత్ రోడ్డు ప్రమాద బాధితురాలికి 11 లక్షల రూపాయలు పరిహారంగా చెల్లించాలని ఐదో అదనపు జిల్లా జడ్జి, అదాలత్ చైర్మన్ జి. వేణు అవార్డు జారీ చేశారు. దామరచర్ల మండలం రాళ్లవాగుతండాకు చెందిన యువతి దీరవత్ మీనాను వాడపల్లి వద్ద లారీ ఢీకొని చేతి మీదుగా పోవడంతో చేయి పూర్తిగా తొలగించారు. కోర్టులో కేసు నడుస్తూనే ఉంది. లోక్ అదాలత్ లో ఇన్సూరెన్స్ అధికారులను పిలిపించి పరిహారం చెల్లించాలని కోరడంతో రూ.11లక్షలు ఒప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎడిజె వేణు మాట్లాడుతూ మిర్యాలగూడలో 3 కోర్టుల్లో న్యాయాధికారులు లేని కారణంగా పూర్తి స్థాయిలో లోక్ అదాలత్ నిర్వహించలేక పోతున్నామని, అయినా ఆయా కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. లోక్ అదాలత్ ద్వారా రాజీ చేసుకుని పరిష్కరించుకోవాలని ఆయన తెలిపారు. అదాలత్ లో సీనియర్ సివిల్ జడ్జి సుజయ్, రెండో స్పెషల్ కోర్టు మేజిస్ట్రేట్ శ్రీదేవీ, ఎపిపిఓ దీపారాణి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.రామకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షుడు ఎండి.ఇబ్రహీం, కోశాధికారి పవన్ కుమార్, స్పెషల్ ఎజిపి శ్రీధర్ గౌడ్, గోదాల వెంకట్ రెడ్డి, లింగంపల్లి శ్రీనివాస్ లు పాల్గొన్నారు.






## మహిళా మేజిస్ట్రేట్, న్యాయవాదులను సన్మానించిన బార్ అసోసియేషన్





**మిర్యాలగూడ నవభూమి, మార్చి 8:-** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మిర్యాలగూడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా రెండో స్పెషల్ మేజిస్ట్రేట్ శ్రీదేవి, ఎపిపిఓ దీపారాణి, న్యాయవాదులు స్వరాజ్యం వెన్నెల, భవానీ,సుష్మిత, శ్రీదేవి, స్వాతి, పద్మాలను శనివారం ఘనంగా సన్మానించారు. వారిని ఐదో అదనపు జిల్లా జడ్జి జి. వేణు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.రామకృష్ణారెడ్డి వారితో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు శుభాకాంక్షలు తెలుపుతూ మహిళలు ఇంకా అభివృద్ధి చెందాలని కోరారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఎండి.ఇబ్రహీం, కోశాధికారి పవన్ కుమార్, స్పెషల్ ఎజిపి శ్రీధర్ గౌడ్, గొడాల వెంకట్ రెడ్డి, ఎల్.శ్రీనివాస్, మల్లేష్ యాదవ్ లు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపిన మార్కెట్ చైర్మన్

**తిరుమలగిరి , నవభూమి,:**అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్ మాట్లాడుతూ మండల కేంద్రం లో ఉన్న మహిళలందరికీ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ వ్యవసాయ మార్కెట్లో పనిచేస్తున్న మహిళలందరికీ శాలువాలతో సత్కరించి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ సాధికారత, లింగ సమానత్వం సాధించే దిశగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలన్నింటిలోనూ మహిళలకే ప్రథమ ప్రాధాన్యతనిస్తోందని గుర్తుచేశారు. సృష్టికి మూలం, జగతికి ఆధారం, అలుపెరగని శ్రమతత్వంతో పనిచేస్తున్న నారీశక్తికి మార్కెట్ చైర్మన్ ప్రత్యేక వందనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మిలాల్ నాయక్, పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్,%లాజు% సొసైటీ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్,మార్కెట్ డైరెక్టర్ రాపాక సోమేష్, మమ్మద్ ఆఫీస్, దొడ్డ రమేష్, ఆంగోతు రాములు నాయక్, గదరబోయిన ఉప్పలయ్య,రవి, ఎల్సోజు నవీన్,సోమయ్య, యస్టీ సెల్ అధ్యక్షులు ప్రేమ్ ప్రసాద్, రాజు, సుధాకర్ నాయక్, సైద,బీమా హమాలీలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

